క్లుప్తంగా...

నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

గోల్కొండ: ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి గురువారం డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మెహదీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ బీవీకే మూర్తి బుధవారం తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తమతమ సలహాలు, సూచనలను 99592 26133లో సంప్రదించాలని ఆయన కోరారు.

వృత్తి విద్యతో మెరుగైన ఉపాధి అవకాశాలు

విజయనగర్‌కాలనీ: వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందే పాలిటెక్నిక్ విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలున్నాయని విద్యాశాఖ ఆర్‌జేడీ శ్రీనాథ్, మాసాబ్‌ట్యాంక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాజేశ్వరీదేవి తెలిపారు. బుధవారం కళాశాలలో వృత్తి నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సమన్వయకర్త ఎం. లక్ష్మణ్, జిల్లా ఉపాధికల్పనాధికారి ఎస్.మైత్రిప్రియ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయానికి వెండి అందజేత



కైలాష్ గంగపుత్రకు వెండిని అందజేస్తున్న దాతలు

గౌలిపురా: గౌలిపురాలోని శ్రీశ్రీ మహంకాళి మాతేశ్వరి, భారతమాత దేవాలయానికి హైకోర్టు అడ్వొకేట్ గురుజాల్ భీమాచారి, సిటి సివిల్ కోర్టు అడ్వొకేట్ గురుజాల్ పరమేశ్వరి దంపతులు 250 గ్రాముల వెండి, దేవాలయ ప్రధాన కార్యదర్శి అల్లి మధుసూదన్ గిరి, ఉమామహేశ్వరి దంపతులు 250 గ్రాముల వెండిని దేవాలయం అధ్యక్షులు ఎర్మనీ కై లాష్ గంగపుత్రకు అందజేశారు. అనంతరం అమ్మవారికి వారు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

రూ.2.26 లక్షలు పలికిన లడ్డూ



లడ్డూతో మోహన్ కన్సల్టెన్సీ నిర్వాహకులు

చాంద్రాయణగుట్ట: లలితాబాగ్ శ్రీ మల్లిఖార్జున నగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని విఘ్నేశ్వర సాయిదామం గణనాథుడి 21 కిలోల లడ్డూను మోహన్ కన్సల్టెన్సీ సంస్థ రూ.2,26 లక్షలకు వేలం పాటలో దక్కించుకుంది. లడ్డూ దక్కించుకున్న వారిని నిర్వాహకులు దయానంద్, నరేందర్ రెడ్డి, మోహన్ బాబు, కె.మల్లేష్, ప్రణీత్ తదితరులు సత్కరించారు.

కంచన్‌బాగ్ డీఆర్‌డీఓ టౌన్‌షిప్‌లో రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరంలో పాల్గొన్న దాతలు

సంతోష్‌నగర్: కంచన్‌బాగ్‌లోని డీఆర్‌డీఓ టౌన్‌షిప్‌లో బుధవారం ఎస్టేట్ మేనేజ్‌మెంట్ యూనిట్ (ఆర్ అండ్ డీ), సీజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్–8 సంయుక్తాధ్వర్యంలో మెడికోవర్ హస్పిటల్స్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో ల్యాబ్ ఉద్యోగులు, ఇతర ఉద్యోగులతో పాటు స్థానికులు దాదాపు 70 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఎస్టేట్ మేనేజ్‌మెంట్ యూనిట్ చీఫ్ ఇంజినీర్ అండ్ ఎస్టేట్ మేనేజర్ డాక్టర్ షేక్ గౌస్ మోహీద్దీన్ పాల్గొన్నారు.

దాసోజు శ్రవణ్‌కుమార్ అభ్యర్థిత్వాన్ని గవర్నర్ పునఃపరిశీలించాలి

సుల్తాన్‌బజార్ : తెలంగాణ రాష్ట్ర కేబినెట్ గవర్నర్ కోటా కింద సిఫార్సు చేసిన డాక్టర్ దాసోజు శ్రవణ్‌కుమార్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని పునఃపరిశీలించి ఆమోదించాలని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వేములవాడ మదన్‌మోహన్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ లాలకోట వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి కృష్ణమాచారిలు తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్‌ను కోరారు. బుధవారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... బడుగు బలహీన వర్గాల బలమైన గొంతుకగా దాసోజు ఎదిగారన్నారు. గవర్నర్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని దాసోజు శ్రవణ్‌ను ఎమ్మెల్సీగా ప్రకటించాలని లేని పక్షంలో గవర్నర్ తీరును నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు.

బాధితురాలికి రూ.లక్ష జమ

జియాగూడ: ఒక్కరోజు వ్యవధిలోని బాధితురాలికి బ్యాంకు ఖాతా తెరిచి లక్ష రూపాయాలు జమ చేసినట్లు హైదరాబాద్ మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ తెలిపింది. ఈ మేరకు బుధవారం నాంపల్లి క్రిమినల్ కోర్టులో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.సంకోషి ద్వారా ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను అందజేశారు. ఈ మేరకు మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అధికారులు వివరాలు వెల్లడించారు. మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గత సంవత్సరం ఓ మైనర్ బాలిక లైంగికదాడికి గురైంది.ఈ కేసులో నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధించారు. అంతేకాక బాధితురాలికి లక్ష రూపాయాల పరిహారం ఇవ్వాలని పేర్కొన్నారు. దీంతో ఈ మొత్తాన్ని బాధితురాలి ఖాతాలో జమచేశారు.

ఘనంగా గణేష్ నవరాత్రి వేడుకలు

వినాయక నవరాత్రులు చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్లలో ఘనంగా జరిగాయి. భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం నిమజ్జనం సందర్భంగా శోభాయాత్ర ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలీసులు కట్టుదిట్ట చర్యలు తీసుకున్నారు.



భరత్‌నగర్ యూత్ అసోసియేషన్‌లో..



చుడిబజార్‌లో..



గన్‌ఫౌండ్రీలో..



ఛత్రి చౌరస్తాలో..



నవభారత్ అసోసియేషన్ గణపతికి బీజేపీ నేత సంతోష్ చారి పూజలు



జుమ్మెరాత్ బజార్‌లో ..



ఇమాంపురా ఎన్‌బీఎస్‌లో..



గుడిమల్కాపూర్‌లో..



అబిడ్స్‌లో గోషామహాల్ బీఆర్ఎస్ నాయకులు



ఛత్రినాకలో..



గోల్కొండ మోహలా గంజ్‌లో..



గౌలిపురా: నల్ల పోచమ్మ బస్తీలో..



న్యూ గంగానగర్‌లో..



ఇబ్రహీంబాగ్‌లో..



గౌలిపురాలో..



ఉప్పుగూడ అశోక్‌నగర్‌లో..



యాకుత్‌పురా ఏక్తా జనశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..



చార్మినార్: వినాయకుడి పూజల్లో పాల్గొన్న సర్వేశ్ గౌడ్ తదితరులు



దూల్‌పేట్‌లో ..



మహేష్‌నగర్‌లో..



డబీర్‌పురా గణేష్ సేనవా అసోసియేషన్ ఆధ్వర్యంలో ..



యాకుత్‌పురాలో..



చార్మినార్ వద్ద..

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు, మేయర్, సీపీ



దూద్‌బౌలి: గురువారం నిర్వహించనున్న వినాయక నిమజ్జన శోభాయాత్రను పురస్కరించుకొని బుధవారం మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహ్మద్ మహమూద్ అలీ, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ రోనాల్డ్ రోస్, పలువురు శాఖల అధికారులతో కలిసి చార్మినార్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. నగర పోలీసు కమిషనర్‌ను వినాయక శోభాయాత్ర సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చార్మినార్ వద్ద నుంచి ప్రత్యేక బస్సుల్లో గుల్జార్‌హౌజ్, మదీనా, అఫ్జల్‌గంజ్ మీదుగా ట్యాంక్‌బండ్ వెళ్లారు.

సమస్య పరిష్కారానికి సీఎం కృషి

సుల్తాన్‌బజార్: తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుట్టి సత్వర చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావులకు తెలంగాణ వైద్య విధాన పరిషత్ జేఏసీ ధన్యవాదాలు తెలిపింది. ఈ మేరకు బుధవారం టీఎస్ఎంఎస్ ఐడీసీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ నేతృత్వంలో వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్‌కు జేఏసీ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛాలు అందజేసి



వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న జేఏసీ ప్రతినిధులు

ధన్యవాదాలు తెలిపారు. కో చైర్మన్ డాక్టర్ రావూఫ్, కన్వీనర్ సోమ మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

శోభాయాత్రకు సర్వం సిద్ధం



డిగ్నిటీ హౌజింగ్ కాలనీలో వినాయకుడి లడ్డూను దక్కించుకున్న మంద సాయికుమార్

చార్మినార్: సామూహిక గణేష్ నిమజ్జనోత్సవ ఊరేగింపునకు పాతబస్తీ ముస్తాబైంది. ఇప్పటికే బుధవారం పాతబస్తీలోని కొన్ని వినాయక విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి. గురువారం బాలాపూర్ నుంచి ప్రారంభమయ్యే ప్రధాన ఊరేగింపు కోసం ఇప్పటికే దక్షిణ మండలం పోలీసులు ట్రయిల్ నిర్వహించారు. నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్, దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య, దక్షిణ తూర్పు మండలం డీసీపీ సీహెచ్ రూపేష్ తదితరులు పాతబస్తీలోని కీలకమైన అన్ని ప్రాంతాల్లో పర్యటించి శాంతి భద్రతలను పర్యవేక్షించారు. మండపాలను సందర్శించిన వారు ఆయా ప్రాంతాల్లోని ఉత్సవాల నిర్వాహకులతో చర్చించారు. బాలాపూర్ నుంచి ప్రారంభమయ్యే ప్రధాన ఊరేగింపు బార్కాస్, చాంద్రాయణగుట్ట చౌరస్తా, ఫలక్‌నుమా, షంషీర్‌గంజ్, అలియాబాద్, శాలిబండ, లాల్‌దర్వాజ మోడ్, చార్మినార్, మదీనా, నయాపూల్ ద్వారా అఫ్జల్‌గంజ్‌ల మీదుగా కొనసాగుతుంది. ఎలాంటి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా గట్టి బందోబస్తు చర్యలు తీసుకున్నారు. ఇదిలా ఉండగా డిగ్నిటీ హౌజింగ్ కాలనీలో జరిగిన లడ్డు వేలం పాటలో మంద సాయికుమార్ కుటుంబ సభ్యులు రూ.66 వేలకు సొంతం చేసుకున్నారు.

రాధాకృష్ణకు బిజినెస్ ఫైనాన్స్ ఎక్సలెన్స్ అవార్డు



అవార్డు అందుకున్న రాధాకృష్ణ సిద్దవటం

అబిడ్స్ : బిజినెస్ ఫైనాన్స్ రంగాల్లో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు ఆధ్వర్యంలో బిజినెస్ ఫైనాన్స్ ఎక్సలెన్స్‌అవార్డును రాధాకృష్ణ సిద్దవటం అందుకున్నారు. అంతర్జాతీయ వేదికపై లండన్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందుకున్నారు. అంతర్జాతీయ స్థాయిలో బిజినెస్ ఫైనాన్స్ ఎక్సలెన్స్ అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



నివాళులర్పిస్తున్న అమృత్‌కుమార్ జైన్, విద్యావేత సూరపల్లి రవికుమార్

అబిడ్స్: కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఆయన విగ్రహానికి సంఘసేవకులు అమృత్‌కుమార్ జైన్, విద్యావేత్త సూరపల్లి రవికుమార్, ప్రముఖ కవయిత్రి పోచం సుజాత, పోచం స్వామి, సూరపల్లి సంపత్‌కుమార్‌లు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజా సేవలో మజ్లిస్ అగ్రగామి



ఆరోగ్యశ్రీ కార్డు క్యాంప్‌లో ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: ప్రజా సేవలో మజ్లిస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని ఆ పార్టీ కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. బుధవారం గోల్కొండ, టోలిచౌకీ, కార్వాన్ తదితర ప్రాంతాలలో మజ్లిస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను కలుసుకోని తమ ఆరోగ్యశ్రీ కార్డు ఇంత వరకు రాలేదని తమ గోడును వివరించారు. ఆహార భద్రత కార్డు ఉండి కూడా తమకు ఆరోగ్యశ్రీ కార్డు లేదని వారు ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆహార భద్రత కార్డు ఉండి ఆరోగ్యశ్రీ కార్డు లేని వారికి ప్రభుత్వం ఒక మంచి అవకాశం ఇచ్చిందని తమ పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోని ఆరోగ్యశ్రీ కార్డు పొందవచ్చునని ఆయన అన్నారు. మజ్లిస్ నాయకులు అలీముద్దీన్, జబ్బార్ తదితరులున్నారు.

గుడిమల్కాపూర్‌లో శాంతి ర్యాలీ



శాంతి ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు బంగారి ప్రకాష్, పీస్ కమిటీ నాయకులు

గోల్కొండ: విద్యార్థులకు మతసామరస్యంతో పాటు వివిధ మతాల ప్రత్యేకతలపై వివరించాలని గుడిమల్కాపూర్ మాజీ కార్పొరేటర్ బంగారి ప్రకాష్ అన్నారు. బుధవారం పీస్ అండ్ మైత్రి కమిటీ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్‌లో మందిర్ టూ మజీద్ పీస్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. దీనిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ సెక్యూలర్ ప్రభుత్వం ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్ పక్కా సెక్యూలర్ వాది అని అన్నారు. కార్యక్రమంలో కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి మిత్ర కృష్ణ, బీజేపీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి టి.అమర్‌సింగ్ తదితరులున్నారు.

గణనాథుడి ఊరేగింపు



నిమజ్జనంపై సమీక్షా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు

గోల్కొండ: నేడు జరిగే వినాయక నిమజ్జనం ఊరేగింపును శాంతియుతంగా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గం అభ్యర్థి మిత్ర కృష్ణ అన్నారు. నిమజ్జనం ఏర్పాట్లపై బుధవారం ఆయన లక్ష్మీనగర్ చౌరస్తా వద్ద గల బీఆర్ఎస్ నాయకులు కె.శేఖర్‌రెడ్డి కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు తమతమ ప్రాంతంలోని వినాయక మండపాల నిర్వహకులతో మాట్లాడి వారికి ఊరేగింపుపై సలహాలు, సూచనలు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కె.శేఖర్‌రెడ్డి, శేఖర్‌యాదవ్, చందు, వెంకటేష్ తదితరులున్నారు.

ముగిసిన టెన్నికాయిట్ క్రీడాకారుల శిక్షణ



క్రీడాకారులకు కిట్లను పంపిణీ చేస్తున్న సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ రమేశ్ తదితరులు

గౌలిపురా: గౌలిపురాలోని మిత్రా క్లబ్ ప్లే గ్రౌండ్‌లో ఇండియన్ టెన్నికాయిట్ టీమ్ శిక్షణ శిబిరం మంగళవారం రాత్రి ముగిసింది. ఈ నెల 29వ తేదీ నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు సౌతాఫ్రికాలో జరగనున్న 5వ వరల్డ్ కప్ టెన్నీకాయిట్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఈ టీమ్ సభ్యులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు సంరెడ్డి సురేందర్ రెడ్డిలు కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టెన్నీ కాయిట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ ఆదిల్ల యాదయ్య, శ్యామ్ ప్రసాద్, ఎస్.లక్ష్మీకాంతం, ఎం.రవీందర్, పి.ఇమానియల్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తలసానికి సన్మానం



మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానిస్తున్న గాజుల అంజయ్య

చార్మినార్: వినాయక నిమజ్జన శోభాయాత్ర ప్రధాన రోడ్డును పరిశీలించడానికి చార్మినార్ కట్టడం వద్దకు వచ్చిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మీరాలంమండి శ్రీ మహంకాళేశ్వర దేవాలయం కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య మర్యాదపూర్వకంగా ఆయనకు స్వాగతం పలికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వినాయక చవితి ఉత్సవాలను అత్యంత వైభవంగా కన్నుల పండువగా నిర్వహించడానికి ప్రభుత్వం తరపున అన్ని విభాగాల అధికారులు ఎంతో చక్కగా పని చేశారన్నారు.

ఉత్తమ కార్డియాలజిస్టు అవార్డుకు డాక్టర్ ఇమాముద్దీన్



డాక్టర్ ఇమాముద్దీన్

అఫ్జల్‌గంజ్: కార్డియాలజిస్టు 2023 అవార్డుకుగాను డాక్టర్ ఇమాముద్దీన్ ఎంపికయ్యారు. గత 20 సంవత్సరాలుగా ఆసుపత్రిలో పేద రోగులకు గుండె సంబంధిత చికిత్సలు చేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎం.రాజ్‌నారాయణ్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ నెల 29న నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ అశోక్, పలువురు ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. ఉస్మానియా ఆసుపత్రిలోని కార్డియాలజీ విభాగాధిపతిగా కొనసాగుతున్న డాక్టర్ ఇమాముద్దీన్‌కు అంతర్జాతీయ హృద్రోగుల దినోత్సవం (వరల్డ్ హార్ట్ డే) సందర్భంగా అవార్డు అందజేస్తున్నట్లు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్ పేర్కొన్నారు.

మణిపూర్‌లో జన జీవితాలను పునరుద్ధరించాలి



మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు

సుల్తాన్‌బజార్: మణిపూర్‌లో విస్తారంగా ఉన్న ఖనిజ సంపదను ఆదాని, అంబానీలకు కట్టబెట్టేందుకే కుట్రపన్ని ఘర్షణలను కేంద్రం సృష్టించిందని ప్రొఫెసర్ హరగోపాల్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ జి.లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నారాయణరావులు ఆరోపించారు. బుధవారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... ఈ నెల 12 నుంచి 18 తేదీ వరకు మణిపూర్‌లో పర్యాటించి అక్కడ జరిగిన సంఘటనలపై సమగ్రమైన వివరాలను సేకరించామన్నారు. గత ఐదు నెలలుగా మణీపూర్‌లో ప్రజల మధ్య కొనసాగుతున్న వైరుధ్యాలను పరిశీలించాల్సిన ప్రభుత్వాలు మరింత ఆజ్యం పోశాయన్నారు. ప్రభుత్వం చర్చలు జరిపి మణిపూర్‌లో జనజీవితాలను పునరుద్ధరించాలని కోరారు. సమావేశంలో రాజు, సురేష్‌కుమార్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు



సభలో మాట్లాడుతున్న గెల్లు శ్రీనివాస్ యాదవ్

చార్మినార్: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అనేక పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ సిటీ కళాశాల కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగం మూడు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక వేడుకల ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ... భౌగోళికంగా దక్కన్ పీఠభూమిపై ఉండి సంవత్సరం పొడవునా ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగం ఇప్పటికే దేశ, విదేశీ పర్యాటకులకు ఆకర్షిస్తుందని.. మరింత అభివృద్ధి చేయడంతో ఇదొక ఆదాయవనరుగా కూడా తోడ్పాడుతుందన్నారు. వంద సంవత్సరాల చారిత్రక భవనంలోని సిటీ కళాశాలలో బీబీఏ ట్రావెల్ టూరిజం కోర్సు అందించడం అభినందనీయమని... పర్యాటక అభివృద్ధి సంస్థ క్షేత్రస్థాయి విద్యార్థులకు అవసరమైన ఇంటర్‌షిప్‌లు అందిస్తుందని హామీ ఇచ్చారు.

ప్రపంచ సంస్కృతికి మీనియేచర్ హైదరాబాద్ : మామిడి హరికృష్ణ

కాలు కదపకుండా అభివృద్ధిని సాధించలేమని భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ అన్నారు. ఆదిమ కాలంలో ఆహారం కోసం , రక్షణ కోసం పరుగులు పెట్టిన మనిషి, ఇవాళ జ్ఞాన విజ్ఞానాల కోసం ఆనందానుభూతుల కోసం దేశ, విదేశాలు పర్యటిస్తున్నాడన్నారు.